The First Telugu Bi-Weekly in Andhra Desa. The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు దక్కను

(27/81)

GOLAKONDA PATRIKA HYDERABAD Dn.

సంపుటము ౫	ప్రజోత్పత్తి నామ సంవత్సర వైశాఖ శు॥ ౭ శనివారము 25-4-31	సంచిక ౩౩

గ్రామజన దరఖాస్తు

కొలది ప్రతులు మాత్రమే మిగిలియున్నవి

ఆలసించినను ఆశాభంగము కలుగును

వెల రెండణాలు మాత్రమే.

పోస్టేజి ఖర్చు నిమిత్తము [illegible]

[illegible] గోలకొండపత్రిక

సుల్తానుబజారు హైద్రాబాదు

సైక్లోస్టైల్ మెషీను


సైక్లోస్టైల్ మెషీను [illegible]

మేనేజరు గోలకొండపత్రిక

గోలకొండ ముద్రాక్షరశాల

పలురకముల అచ్చుపనులు బ్లాకు ప్రింటింగు

మరియు బైండింగు



గ్రంథములు	ఫారములు
రశీదుపుస్తకములు	నోటీసులు [illegible]
నాటకా టిక్కెట్లు	[illegible]
సినిమా టిక్కెట్లు	విజిటింగ్ కార్డులు
వర్తకపు ఫారములు	ప్రామిసరీనోట్లు

తెనుగు ఇంగ్లీషు

[illegible]

మేనేజరు

గోలకొండ పవర్ ప్రెస్

సుల్తానుబజారు హైద్రాబాదు

దిగంబర యోగిపుంగవుడగు మహాత్మునిచే కనిపెట్టబడినవి!

భారతీయులకు పంచితమూను — హనుమాన్ మంత్రికకవచము — ఇంచిన విచారించకపోరు

హనుమాన్ మంత్రికకవచము

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మా కవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే యవరికోరికలు కొనసాగవు? సందేహమున్నవారికి యీ సమయము దాటిపోయినవెనుక విచారించుట వింతగాదు. బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ బాలారిష్టములు ఈ కవచము ధరించిన బాసిపోవును. గొడ్డురాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు నదుద్యోగమును విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుటకు సందేహము నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును. వేలకొలది యోగ్యతాపత్రములు మావద్ద కలవు. ప్రపంచకమునకు మానవులలో యెట్టి శక్తియైనను గలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు. త్రిశంకుడు విశ్వామిత్రుని మహామంత్రశక్తిచే స్వర్గమునకు పంపగలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే. యీ సమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము.

ఈ కవచమును స్త్రీపురుషులు ధరించవచ్చును. దీనిని కుడిచేతికి కట్టుకొనవలయును. స్త్రీలు ఋతుమతులగునప్పుడు (ముట్టుకొనరాని సమయమున) తీసివేయవలయును మరల ధరించునపుడు పాలతో శుద్ధిచేయవలయును. రాజోపసంగతులు (పళ్ళెంకు రూ 1 మాత్రమే. ఆలస్యింపరాదు.

మేలు బంగారు హనుమాను కవచము ఖరీదు రూ 5-0-0 వెండిది 3—0—0

డిటో రాగిది 2-8-0

ప్రసిద్ధరామకవచము (స్పెషల్) బంగారది స్పెషలు ఖర్చు 8—0—0

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము. నాగావళీపడు
కొల్ సిటీ [గంజాంజిల్లా]

కలరా కలరా
నలువైపుల కలరా వ్యాపించినది, కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటు చేయుచున్నదో చూడుడు.

పద్మాజీ పిస్తంజీ మఖ్తారంగు రహీంఖాన్ సాహెబ్ గారు వ్రాయుచున్నారు —

అబ్దుల్ కరీంసాహెబ్ నక్షత్రులకును భూపాల్ నందింస్రు కర్నూలుగు సోదారు గారివి లక్ష్మమ్మ నాదరకను కలరా సోకెను కొదవపాడ్రిణమలపై అ వదలకొనక కానికరి పితుల్లా హుసేన్ సాహెబ్ పత్రికలు మున్నగువారు బొష మున క్రమముగ నుపయోగించిరి అందుచే వారు ఆరోగ్యమును పొందిరి.

దీనిని ఒట్టిపేమ విన్నవించునేమన అంటువ్యాధులను కలరా ప్లేగు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క మొదలకొని అయిదుచుక్కలవరకు వారివారి వయస్సునుబట్టి త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపు చున్నాము.
వెలఖానా ౮ణా.

కార్ఖాన జిందా తిలస్మాత్
Zinda Tilsmath Co చిక్కడపల్లి, హైద్రాబాదు (దక్కన్)

ఆంధ్రిబ్యాంక్ లిమిటెడ్
హైదరాబాదు దక్కన్

వడ్డీల వివరము

కాలరు సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4½%
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు	4%
హాలీ లేక కల్దారు కరెంటు ఎక్కౌంట్లు (జనవరినుండి జూన్వరకు)	2½%
కల్దార్ కరెంటు ఎక్కౌంట్లు (జూలైనుండి డిసెంబరువరకు)	2%

ఎక్కౌంట్లు ఒక్కొక్క కోరనే హాలీలోను కల్దార్లోను తెరువ వచ్చును.
ఫిక్సడ్ డిపాజిట్లు తీసుకొనబడును.
మిగత వివరములు బ్యాంకునందు తెలుసుకొన వచ్చును.
బ్యాంకు ఉదయం 9 గంటలనుండి తెరచి యుండును.

కే. ఎ. శ్రీ ఎం. ఎ. నర్స్. బి. ఎ. బి. సెక్రటరీ } ఎస్. ఎమ్. ఎస్. ప్రెసిడెంటు

దక్కన్ బుక్ అండ్ స్టేషనరీ మార్ట్

ఆబిడ్సు బిల్డింగ్సు హైద్రాబాదు

మా వద్ద స్కూల్ కాలేజి క్రింది తరగతులనుండి పైతరగతులవరకు అన్ని పుస్తకములు తెలుగు, ఉర్దూ, పార్సీ ఇంగ్లీషు పుస్తకములు వర్ణాల కాగితములు నోటుబుక్కులు, కలములు పెన్సిళ్ళు మొదలగు సకలవిధమగు స్టేషనరీ సామానులు దొరుకును. జిల్లాల పాఠశాలల వారికి చౌకగా సామాను సరఫరా చేయబడును. ఆర్డరు వి. పి. గా పంపబడును.

Deccan Book & Stationary Mart

ఖద్దరు ధరించుడు పరిశ్రమల పోషించుడు

ధరలు తగ్గింపబడినవి

మానవ్వ వడుకునూలుతో తయారుకాబడిన ధోవతులు, చీరెలు, షర్టింగులు, కోటింగులు, తుండుగుడ్డలు యింకా పలురకముల అద్దకపు గుడ్డలు అమ్మకమునకు గలవు వర్తకులకు కమీషన్ యివ్వబడును. వివరములకు వ్రాయుడు.

శ్రీరామ్ ప్రేమ్‌జీ ఖద్దరు ఖాదీభాండారు
44 జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాదు
లేక
509 రెసిడెన్సీ మార్కెటువీధి
ప్రేమ్‌థియేటరువద్ద హైదరాబాదు (దక్కన్)

కావలెను

ఈ క్రింది ప్రాంతములనుండి గోలకొండ పత్రికకు వార్తలువ్రాయు విలేఖరులు కావలయును.

౧. వనపర్తి సంస్థానము
౨. గద్వాల ,,
౩. ఆత్మకూరు ,,
౪. గోపాలపేట ,,
౫. రాయచూరు (టవున్)
౬. నిజామాబాదు ,,
౭ మహబూబునగరము ,,

ఆయా ప్రాంతములవారు విలేఖరులుగా నుండగోరిన మాకు తెలుపప్రార్థితులు.

సంపాదకుడు
గోలకొండ పత్రిక హైద్రాబాదు

సమరమా లేక సంధియా?

విల్లింగ్డను ప్రభువునకు బరూచాగారి బహిరంగ లేఖ

"గాంధీజీయును, కాంగ్రెసు వర్కింగు కమిటి సభ్యులును, ఇతర స్వతంత్రాభిప్రాయములుగల వ్యక్తులును, మీయొక్క సున్నేహితులు కాని సర్ బిరుదాంకితులును యూరోపియను వాణిజ్య సంస్థలును, సంస్థానాధీశులును కారు."

"బ్రిటను గాంధీతో పరిష్కారము గావించుకొననిచో మీరే తుది రాజప్రతినిధు లయ్యెదరు"

భారత నవయువకులు

మహాశయా!

ఈ దేశముపై మీరు పాదము లిడిన పిదప మీయొక్క ముఖస్తోత్రముల నొనరించు పూర్వ స్నేహితులును, స్వార్థపరులగు యుద్యోగులును మీ చుట్టు గూడెదరు. వట్టికతో శాంతిప్రియులగు మీకు భారతదేశము అతివేగముగా చలన మొనర్చుచున్న సంగతి తెలిసియేయుండును. పట్టము యొక్క కార్పొరేషన్ మీకర్పించిన స్వాగత పత్రమునకు జాతీయ వర్గమువారి ఆమోదన లేదని మీకు తెలియునా? బిరుద, స్వాగత గౌరవ, ప్రభుత్వ విందులు నిపుడు భారత యువ్వనుల మనస్సు నాకర్షించుట లేవు మీయొక్క హృదయ రంజనకును, పరాలివ ప్రపంచా తిథి యూహ్వానమునకును నిదియొక గొప్ప యాటంకము.

మీ సున్నేహితు లెవరు?

లార్డు విల్లింగ్డను! భారత వర్షమునందు మీయొక్క సున్నేహితు లెవరో నేను చెప్పవచ్చునా?

(౧) "సర్" బిరుదాంకితులు గారు!

(౨) టర్ఫ్ క్లబుయొక్క దారోగాలు గారు!

(౩) యూరోపియన్ వాణిజ్య సంఘమువారు కారు!

(౪) తమ ప్రజలపై దౌర్జన్య మొనరించుచుండు సంస్థానాధిపతులు గారు.

(౫) క్రేరారు, హేలీగారలు కారు.

(౬) అల్లెను, మాష్టరుగారలు కారు.

(౭) రాజప్రతినిధి భవనమును చుట్టి ముట్టి యుండి ముఖ స్తోత్రముల నొనరించు నట్టివారు కారు.

(౮) మహాత్మాగాంధీ, కాంగ్రెసు కార్యనిర్వాహక సభ్యులును, మరియు సైనను మీ ప్రభుత్వముపైనను ప్రజల యుద్రేక్య మేరీతిగా నున్నదియు నిష్కపటముగను, నిర్భయముగను చెప్పునట్టి స్వతంత్ర్య ప్రియులును నగువారే మీ సున్నేహితులు.

సమరమా లేక శాంతియా!

మీరు భారతదేశ రాజప్రతినిధిగా నియమింపబడిన పిదప తాత్కాలిక సంధి, భవిష్యత్సంధిగా మారకున్నచో మీరొక బలవత్తరమైన హస్త నైపుణ్యాతిను గనబరచెదరనియు, రెండు వందల నాయకులను దేశమునుండి వెడల గొట్టెదరనియు, పత్రికలలో నొకవదంతి ప్రబలెను. భారత దేశములో శాంతి ఉద్యోగుల యిట్టి గర్వోత్తరమైన విధానముపలన వడ్డుగలుగునని వేరుగా చెప్ప నవసరములేదు. ఈ విషయమై సాధ్యమగునంతవరకు మీకు మీ అభిప్రాయమును వెల్లడించుట మంచిదని తోచుచున్నది.

తాత్కాలిక సంధి భవిష్యత్సంధి కాదు

లార్డు విల్లింగ్డను!

గాంధీ-ఇర్విను ఒడంబడి తాత్కాలిక మైనదే. అది భవిష్యత్సంధి పరిమాణముగా లేదు. ఇచ్చటి చాలమంది యుద్యోగులు. ఇంగ్లాండు లోని వారు సంధినిబంధనల నాచరణయందుంచుట కిచ్చగించరు. తాత్కాలిక సంధి విఫలమైనచో దీని భారము ప్రభుత్వము వారిపైననే యుండును. ఏలయన తాత్కాలిక సంధి షరతులను పరిపూర్ణముగ నెరవేర్చుటకు గాంధీజీ ప్రజల ప్రబోధించుచున్నారు.

సాంఘిక సమస్య

ఈ సమస్య యిప్పుడు భయంకర రూపము దాల్చినది. కాని దయచేసి మీరు ప్రజల గూర్చియు. వ్యవహారముల గూర్చియు, అన్యథా భావించకుడు. బెనారసులో జరిగినట్లు కాన్పూరులో కూడ అధికారులు శ్రద్ధవహించియుండిన ఇంత ప్రాణ, ధన, నష్టము కలుగకుండెడిది. మూడవ పక్షము పాలించుచున్నంత వరకు ఈ సాంఘిక కలహములు నిలిచియే యుండునని మీ స్నేహితురాలగు బీసెంటుగారు తెలియ బరుచగలరు. కనుక ఈ వ్యాధియొక్క చికిత్స స్వరాజ్య ప్రభుత్వము క్రింద నుండవచ్చునా లేక మీయొక్క స్వల్ప కాలపు యేలుబడియందా? విల్లింగ్డను ప్రభూ! మీరీ సాంఘిక కలహముల రూపుమాపుటకై ప్రయత్నించెదరా?

అఫ్ఘనిస్థానపు కల్లోలము

అఫ్ఘనిస్థానముతో పోరాడుటకు హిందూస్థానముయొక్క కోట్లకొలది ధనము వెచ్చింపబడినది. హిందూదేశముపై అవసరమునకన్న హెచ్చు పన్నులు విధింపబడినవి భారతదేశము బీదదైనది. విల్లింగ్డను ప్రభూ! ఉత్తర ప్రాంతములో చక్రవర్తియొక్క సైన్యము నుంచుటకు మాత్రమే దిగువ విషయములను గమనించెదరా?

[౧] అఫ్ఘనిస్థానములో కల్లోలము జరుగుట లేదా?

[౨] అమానుల్లాఖానుకు తోడ్పడు విషయమున ప్రజల భావములు అభివృద్ధి చెందుటలేదా?

[౩] హిందూదేశము నాదిర్ఖాను కొరకు ధనము, మందుగుండు పంపుటలేదా?

[౪] అఫ్ఘనిస్థానము యొక్క విదేశాంగ వ్యవహారములలో హిందూదేశము యెవరికైనను సహాయముచేయు టెందులకు?

[౫] ఈ విదేశ వ్యవహారము యొక్క భారము హిందూస్థానమేల భరించవలయును?

లార్డు విల్లింగ్డను! మీ ప్రభుత్వము విషయమున తటస్థముగ నుండవలయును. ఈ విధముగ హిందూదేశపు ధనమును వ్యయపరచరాదు.

సరిహద్దు ప్రాంతపు విధానము

సరిహద్దు ప్రాంతములో నేట్లాడ జరుగుచుండను సైనిక శాఖవారు ఆక్రమణ పద్ధతి ఈ అడవి జాతుల వారిలో రోషము కలిగించుచున్నది అందువలన వారు పగదీర్చుకొనుటకై ప్రయత్నించెదరు. కష్టము ననుభవించెడివారు సైనికాధికారులు కారు కాని అన్నమో రామచంద్రా యని యేడ్చు రైతులును, పన్నులు చెల్లించువారును, సరిహద్దు ప్రాంతపు నివాసులును, అయియున్నారు. విల్లింగ్డను ప్రభూ! ఈ అక్రమమైన విధానమును తప్పక అవవేయుంచుడు. బాంబుల ప్రయోగము కూడ మాన్పించుడు. దీనివలన గొప్ప పోరాటములు జరుగును. మీరు శాంతప్రియులు. కాన శాంతియుత విధాన మవలంబించుడు.

గాంధీజీతో పెషావరేల వెడలరు?

లార్డు విల్లింగ్డను! మీరు గాంధీజీతో పెషావరకు వెడలిన హిందూదేశమును బ్రిటనును కూడ పాలించ గలుగుదురు, అఫ్రీదీలు తొలుత పోగొట్టుకొనిన ఖర్జూరవృక్షముల మైదానముల సంపాదించుటకై పోరాడుచున్నారు. సరిహద్దు ప్రాంతము వారును అడవి జాతులును, గాంధీగారిని దర్శించుటకును వారితో సంభాషించుటకును కోరుచున్నారు. ఇంతియుకాక వారు గాంధీగారి నిర్ణయము ప్రకారము నడచుటకై సంసిద్ధులై యున్నారు. సరిహద్దు యందుగల శాంతి నెలకొల్పుటకు తగిన శాంతి మార్గ ముండగ మీరీపోరాటముల పెంచెదరేల! విల్లింగ్డన ప్రభూ! సైనికాధికారుల మాటలకు చెవియొగ్గకుడు. వారెన్ని యో లోపములను జేసియున్నారు వ్యవహారమును పాడు చేసియున్నారు గాంధీజీతో మీరు పెషావరకు వెడలుడు. మీకు తప్పక విజయము కలుగును దయచేసి ఆలస్యము చేయకుడు

రాజకీయ ఖైదీల విడుదల

దేశములో శాంతి నెలకొల్పబడినదని విశ్వాసము కలిగించుటకు రాజకీయ ఖైదీలను సత్యాగ్రహ ఖైదీలను విడుదల గావించుటలో నాలశ్యము చేయకుడు.

హిందూ దేశ తుది రాజప్రతినిధి

విల్లింగ్డను ప్రభూ! భారత దేశము మార్పు చెందు నట్టి మార్గముపై నిలచియున్నది బ్రిటను సంబంధము తెగింపుకొని వేరుగ నుండుటకై కోరబడుచున్నది బ్రిటను భారత దేశముల మధ్య నాను దిగనున్న వారు గాంధీ గారే బ్రిటను గాంధీజీతో పరిష్కారము గావించుకొనని యెడల మీరే భారత దేశముయొక్క చివరి రాజ ప్రతినిధు లగుదురు.

విల్లింగ్డను ప్రభూ మీరు బ్రిటను భారత దేశములకు సమానస్థితి నుండ వలయునని చెప్పియున్నారు, ఆ వాక్యములను మీరిపుడు ఆచరణయందుంచెదరా? బ్రిటను భారతదేశముల భయంకర పోరాట మునుండి తప్పించెదరా?

గాలి కబుర్లు

బ్రిటిషిండియాలో సత్యాగ్రహోద్యమము పికెటింగు, శాంత రూపం దాల్చింది. అదేమి దురదృష్టమో కాని అక్కడ చల్లారగానే సంస్థానములల్లో భగ్గుమని మండింది. కాథియావాడు, మోర్వీ మొదలగు సంస్థానాలల్లో పికెటింగు చేయుటకై పికెటర్లు కొందరు బొంబాయి, ఇండియాలోనుండి వెడలిరి. రైలు దిగగానే సంస్థానపు పోలీసు వారి నడ్డగించిరి. అనాడు బ్రిటిషిండియాలో ఉప్పు కోఠారులపై దాడి వెడలినప్పుడు శ్రీమతి సరోజినీ నాయుడుగారు పోలీసు లడ్డగింపగా దర్బారుతీర్చి వారి టీరుతో సహా అచటనే కూర్చున్నట్లే మోర్వీసంస్థానములో గూడ వీరందరును అచటనే కూర్చుండిరి. అదేమి ఖర్మమో కాని సంస్థానాధిపతుల దురదృష్ట వశాత్తునో కాని సత్యాగ్రహులను జూచిగానె సంస్థాన ప్రజలకు గూడ ఆవేశము తలకెక్కి పోయింది.

* * * *

ఈ ప్రజలు ముందెట్లాగా మారుతారోనని సంస్థానాధిపతులు బ్రిటిషిండియానుండి ఏ రాజకీయ నాయకుడు రాకుండ శాసించినా కాని ఆ మొండి పత్రికలు—అందుకే ఆ కర్వీ నెసురాయి పుణ్యాత్ముడు వాటిపై ఆర్డినెన్సుతో దండెత్తాడు—ఎంతో మూర్ఖత్వంలో మునిగి తేలుతున్న ప్రజలనైన రాజభక్తి విహీనులుగ, దేశభక్తి ప్రేరేపితులుగా జేసినావి. అందుకోసమే తీవ్రంగా విమర్శించే పత్రికలను సంస్థానాలల్లోనికి రానివ్వకుండ చేసారు. ఎన్నివిధాల తమ ప్రతికూలత్వాన్ని కాపాడదలచుకొన్నా దైవము మాత్రము వీరికి ప్రతికూలుడై యున్నాడు. అయితే ఏమైంది. మోర్వీ సంస్థాన ప్రజలంతా స్టేషను లో కూర్చొనియున్న సత్యాగ్రహులకు చద్దులు గట్టుకొని భోజనాలు తీసికొని వెళ్లి వారికి గడువ పెట్టారు. మా ప్రజలు రాజభక్తులని చెప్పుకొనే యా సంస్థానాధిపతి యిదంతా చూచి కక్కలేక మ్రింగలేక సత్యాగ్రహులతోని సంధి చేసుకున్నాడట. పాపము! విధిలేదు. లేకుంటే యేం చేస్తాడు.

* * * *

ఎన్నడు కలలోనైనా అనుకొని గొప్ప కష్టమొకటి నిజాం రాజ్యములో గూడ సంప్రాప్తమై ఎక్కడలేని కలవరము ప్రారంభించింది. ఇది ఏమి? సికింద్రాబాదు పికెటింగ దెబ్బ. రెండుమూడు మైళ్ల దూరాన గల సికింద్రాబాదునందే పికెటింగు జరుగుతుంటే ఇక్కడేమ ప్రళయం జరగబోతుందని అరచేతిలో ప్రాణాలెట్టుకొని భయపడు తున్నారు ఏపాపమెరుగని నిజాం ప్రభుత్వాధికారులు. ఇచటికి రాకుండుటకే ఉపాయాలు ఏమున్నాయో ఆలోచించు కుంటూన్నారని గాలికబురు బయలుదేరిందిప్పుడే. ఏం చేస్తారు పాపము. ఆ పికెటింగనే భూతము ఎప్పుడు ప్రవేశించినా తమ కార్యము సంపూర్తిగా చేసి పోతుందని వీరి భయము కాబోలు. దీనికి తోడుగా నిప్పులోనె నేయివేసినట్లు కొండా వెంకటప్పయ్యగారు ఏబదివేల మంది స్త్రీపురుష వాలంటీరుల తీసుకొని వస్తున్నారని ఆంధ్ర పత్రికా స్వకీయ విలేఖరో తంతినంపి వీరి భయాన్ని ద్విగుణీకృతం చేసి వైచాడు. అయినా ఈ నైజాం ప్రభుత్వము తడాఖా అచ్చటివారికి గూడా తెలిసేవుంటుందని నమ్మవలసిందే. ఈ సంస్థాన మన్నీట్లోగూడ నాయకమన్యే.

* * * *

అక్బరు చక్రవర్తి మంత్రుల్లో నొకడైన కొలువున వీరబలుడు తన వినోద కథల్లో స్త్రీలవి రెండు రూపాలని చెప్పినాడు. ఒకరూపం అతిభయంకరంగా నున్నట్టిది ఇంకొకరూపం నిర్భయంగా నున్నట్టిది. ఈ రెండు రూపాలుగూడ ఇప్పుడు అనుభవము వలన నిజముగానే కనబడుచున్నాయి. ఇప్పుడు జరుగుచున్న స్వాతంత్ర్యోద్యమంలో గూడ నదివరకు పురుషులు పెట్టుచున్న బాధలను శాంతితో భరించినట్టియు, అత్తమామల పోరును సహించినట్టియు, ప్రభుత్వోద్యోగులనిన నెట్టివారో చూడజాలనట్టియు ముఖ్యముగా ఎఱ్ఱ పాగాలవారనిన గజగజ వడకి అరచేత ప్రాణముల పెట్టికొన్నట్టియు స్త్రీలు ప్రవేశించి జయప్రదంగా నిర్వహించినారు వీరువచ్చియు రానిపదములలో యమునా, సాలొనని దేశీయుల సత్రేకములో నడికింప జేసారు. మమ్ములను చూడగానే పరువెడి పారిపోతారని విర్రవీగి ఎఱ్ఱ తలపాగాలను తిన్నగాపెట్టుని, లాఠీ హస్తమును ధరించి అంగరక్షకులవలె విచ్చేసి పారిపొండని ఆజ్ఞనొసగు పోలీసు వారిని ధిక్కరించి వారు ప్రయోగించు లాఠీ దెబ్బలను సహించుచు, మధ్యమధ్య గాలిలో పేలుచు తుపాకీ గోళ్లను లక్ష్యపెట్టక శాంతిని వీడక సత్యాగ్రహం చేయు నా వీరవనితలను లేరూపము వారో?

* * * *

అట్టి వీరనారీమణులల్లోనే చేరిన యొకామె సికింద్రాబాదులో పికెటింగను ప్రారంభించింది. ప్రథమంలో ఆహార నారీమణి మాత్రం ఓ పొరపాటొనరించినదట. కాని అది లెక్కింపదగింది కాదు. ఆమెనే ఇచట కల్లు సారాయి దుకాణాలముందు సత్యాగ్రహ మొనర్చుటకు ప్రారంభించింది. కొందరు దేశభక్తులగు యువకులుగూడ యామెకు సహకారులై ఉద్యమాన్ని తీవ్రరూపం దాల్చింప జేశారు. ఇదుపరి కొన్నిదినాలకు విదేశవస్త్రాల దుకాణముల ముందుగూడ పికెటింగును ఆరంభించారు. ఇంక ఉపేక్ష చేసినచో ఉద్యమం ముదిరిపోతుందనే ఊహచే కాబోలు నిరక సెక్షన్ ప్రయోగించారు. దానాధారంగాకొని అల్లరి చేయుచున్నారనే నేరమారోపించి పోలీసువారు అరెస్టును ప్రారంభించినా లాఠీ ప్రయోగము ఆరంభించారు. పికెటరులలో చీలకలు గలుగుటకు ప్రయత్నించారు. కాని అది సాగలేదు. తుదకు ఎనమండుగురికి ౭ దినముల శిక్ష విధించారు. వారందరు సంతోషంగా జెల్లోకి వెళ్లారు. వీరందరిని మళ్లి విడుదల చేసినారు. లోగ శిక్ష విధించినట్టి దండనాధికారియే మరల శాంతియుతమైన పికెటింగు చేయుట నేరము కాదని తీర్పు వ్రాసినాడు. పికెటరులు కల్లంగడుల వద్ద పికెటింగు చేయుచున్నప్పుడు జనులు గుమిగూడితె అక్కడినుండి చల్లగా వెళ్లిపొండని ఆజ్ఞాపించినాడు. ఇట్టి ఆజ్ఞ గావించుటకు కారణమేమో దీర్ఘంగా ఆలోచించండి.

"ఆకాశ రామన్న"

మహాత్ముని హితోపదేశము

మనశ్శుద్ధిని ధైర్యమును బలమును వృద్ధినొందించుకొను చుండవలెను

ఏప్రిల్ ౨౧ వ తేది సాయంకాలము అహమదాబాదులో సబర్మతీ ఆశ్రమమునకు చేరువగానున్న డాక్టరు ప్రాణజీవనదాసుగారి బంగళాలో ఖద్దరు విభాగమున పనిచేయుచున్న లక్ష్మీదాసు గాంధీగారి కుమార్తె లక్ష్మిగారియొక్క వివాహము జరిగినది. అపుడు మహాత్ముడు ఆచార్య మీతము వధ్ధించిన విధానులచే ప్రమాణము చేయించెను. అంతటపూర్వము మహాత్ముడు తన ఆశ్రమములోనికి వెళ్లి సాయంకాల ప్రార్థనలను జరిపెను. దండికి బయలుదేరి వెళ్ళుట ఆశ్రమములో మరల ప్రార్థనలను జరుపుట యిదియే తొలిసారి. ఈ సందర్భమునకు మహాత్ముడిట్లు ప్రసంగించెను —

ఇంత త్వరలోనే నేను మరల ఈ ఆశ్రమమునకు రాగలుగుదునని యెప్పుడు తలచియుండలేదు. శాశ్వతముగ సంచరించను జరుగలేదు. ఈ ఆశ్రమములో పెరిగిన యొక బాలిక వివాహము నిమిత్తమే నేనిపుడు వచ్చితిని. ఆశ్రమమునకు సంబంధించిన యొక బాలికా వివాహము యిచ్చటనే జరుగుట ఆశ్చర్యకరమే కాని దీనిని అందరును అవశ్యముగా కొనగూడదు. వివాహము చేసికొనకుండ నుండవలెనని నాయందరును వివాహము చేసికొన వచ్చును. ఆశ్రమములోని బాలికలు నిండుజవ్వనము వచ్చువరకును వివాహము చేసికొనకుండ నుండుట నాకు చాల సంతృప్తికరముగానే యున్నది. ఆశ్రమవాసులు దాంపత్య సంబంధమును త్యజింపవలెనని విధింపబడెను. కాని అది నిర్బంధముకాదు. పెండ్లి చేసికొనినవారుకూడ దాంపత్యసంబంధమును వర్జింపవచ్చును. ఆశ్రమములో నుండగోరువారు ఆశ్రమ నిబంధనలను సరిగా నెరవేర్చుచుండవలెను. దాంపత్యసంబంధమును వర్జింపజాలనివారు ఆశ్రమములో నుండగూడదు. మరల సత్యాగ్రహ మెప్పుడు ప్రారంభమగునో సరిగా చెప్పవీలులేదు. కాని మరల ప్రారంభమయినచో అది కడు తీవ్రతరముగానే యగును. అందులకు ఆశ్రమవాసులందరును సిద్ధముగానుండవలెను. మనశ్శుద్ధిని ధైర్యమును బలమును వృద్ధినొందించుకొనుచుండవలెను. ఇప్పుడు దేశమునందంతటను గూడ సత్యాగ్రహము ప్రబోధము కలిగినది. కాని మరల సత్యాగ్రహము ప్రారంభమగునెడల కోట్లకొలది ప్రజలు పాల్గొనుటకు సిద్ధముగా నుండవలెను. అట్టి నెవ్వరును గూడ పాల్గొనక పోయినను గూడ ఆశ్రమవాసులము మనము మార్గదర్శకులము కావలెను.

శాంతియుతమైన పికెటింగు నేరము కాదు

సికిందరాబాదు కల్లంగడుల పికెటింగు కేసులో మెజిస్ట్రేటు తీర్పు

ప్రజలు పికెటింగు జరుగు స్థలమున గుంపులు గుంపులుగ చేరరాదు. అట్లగుచో వలంటీరులచట్టనుండి తొలగుట మేలు

జైలున కేగిన పికెటరుల విడుదల

సికిందరాబాదు ఏప్రెలు ౨౩:- నేటిదినము ఇచ్చట శ్రీమతి కొమర్రాజు శేషమాంబగారి కేసు విచారణ జరిగెను. శ్రీ ఖాజీ కృష్ణారావుగారు ఈమె పక్షమున వాదించిరి. శ్రీమతి శేషమాంబగారు ప్రభుత్వమునకు తిరిగి పికెటింగు జేతునని నొక పత్రమును ఖాజీ కృష్ణారావుగారి ద్వారా వ్రాసి ఇచ్చిరి. దీనిపై మేజస్ట్రేటు గారు ఈ యమను వదలివేసిరి.

శేషమాంబగారి జవాబు

శ్రీమతి శేషమాంబగారిని అగ్రిమెంటు పత్రమును గూర్చి యడుగగా తనకు శ్రీ ఖాజీ కృష్ణారావుగారు చెప్పినది బోధపడలేదనియు తాము పికెటింగును సాధింతుమనియు తెలిపిరి.

నారాయణానందస్వామి రాక

శ్రీయుత స్వామీ నారాయణానంద స్వామి గారు సికింద్రాబాదునందలి పికెటింగు మున్నగు విషయముల గమనించుటకు [illegible] నుండి సికిందరాబాదకు ౨౨ వ తేదిన వచ్చిరి.

౨౩ వ తేదిన శ్రీమతి శేషమాంబ, ఇతర పికెటరుల విచారణ జరుగు సమయమున కోర్టునందు స్వామీ నారాయణానందుల వారు కూర్చొని విచారణ గావించుచుండిరి.

పికెటింగు

ఏప్రెల్ ౨౨ తేదిన కల్లంగడులవద్ద పికెటింగు జరిగెను. పోలీసువారలు చూడిరి, కాని ఎవరిని అరెస్టు చేయలేదు.

పికెటరుల విడుదల

పికెటింగు కేసి, జైలున కేగినవారల నందరను ప్రభుత్వము వారు వదలివేసిరి. బహుశః ఇది గాంధీ-ఇర్విను ఒడంబడిక ననుసరించి ఇట్లు గావింపబడినదేమో యని తోచుచున్నది. జైలు నుండి విడుదలైన వలంటీరులను వారు జైలునందేమి పని జేయుచుండిరని విచారించగా రాళ్లను పగులగొట్టు పని చేయుచుంటిమనియు వలంటీరులు తెలిపిరి.

తీర్పు

ఏప్రెల్ ౨౩-తేది పగలు ౧౧-౧౫ గంటలకు పి. జె. అండర్సన్ ఎమ్. బి ఇ. మెజిస్ట్రేటు గారి యెదుట ప్రథమ జట్టునందలి ౭ మంది పికెటరుల పక్షమున, శ్రీ). రె తాతాచారిగారు వాదించుచు గరత సెక్షను పికెటర్లకు వర్తించదనియు అయ్యది ప్రజా సామాన్యము నందలి నొకరు తిరగితివారికే యనువర్తించు ననియు నుడివిరి.

మేజిస్ట్రేటుగారు తమ తీర్పునందు శాంతియుతమైన పికెటింగు నేరముకాదనియు ప్రజలు పికెటింగు జరుగు స్థలమున గుంపులు గుంపులుగా చేరరాదనియు, అట్లు చేరినపక్షమున వలంటీరులట నుండి తొలగిన బాగుండుననియు తెలిపిరి.

ఏప్రిల్ ౨౨ తేది సాయంకాలము సికింద్రాబాదు నందలి సుభ్రిక్ స్ట్రీటు జంగము బజారులందు కల్లు సారాయి దుకాణముల యొద్ద శాంతియుతమైన పికెటింగు జరిగెను. పోలీసువారలు లాఠీకర్రలతో పికెటింగు జరుగు స్థలము చుట్టుపట్ల పహరా గావించుచుండిరి. అరెస్టులు జరుగలేదు.

(హైద్రాబాదు న్యూస్ సర్వీస్)

జాతీయ మహమ్మదీయ మహాసభ

ప్రత్యేక నియోజకవర్గములు నష్టదాయకములని సర్ అలీఇమాముగారు తెలుపుట

మతకలహము లను మహాసభవారు నిరసించుట

జాతీయ మహమ్మదీయమహాసభ ఏప్రిల్ ౧౮ వ తేదినాటి పగలు సర్ అలీమాముగారి యాజమాన్యమున సమావేశమయ్యెను. అన్ని రాష్ట్రములనుండియు ప్రతినిధులు వచ్చిరి. ఖురానులోని కొన్ని వాక్యములు చదివిన పిమ్మట ఆహ్వాన సంఘాధ్యక్షులగు మౌలానా ఖుత్బుద్దీన్ వాలీగారు స్వాగత మొసగుచు మౌలానా మహమ్మదలీ, పండిత మోతీలాలు నెహ్రూగారల మరణమునకు విచారము దెలిపిరి. ప్రత్యేక నియోజకవర్గములు హానికరములనియు, అగ్రహాములగు మనవ్యాసముల నొసగుటయె యిటీవల జరిగిన అల్లరులకు కారణమనియు, బాధ్యతాయుత ప్రభుత్వమునకు ప్రత్యేక నియోజకవర్గములు ప్రత్యక్షవిరుద్ధములనియు, మహమ్మదీయులు హిందువులతో కలసి స్వరాజ్యము సంపాదింప వలయుననియు నుడివిరి.

అధ్యక్షులగు సర్ అలీఇమాముగారు ప్రత్యేక నియోజకములు నష్టదాయకములు అనుభవపూర్వకముగా తెలసికొంటిమనియు, స్వాతంత్ర్యసమరములో మహమ్మదీయులధికకృషి యొనర్చిరనియు, జాతీయతలేక స్వాతంత్ర్యస్థాపన వీలుకాదనియు, ప్రత్యేక నియోజకవర్గములు జాతీయతకు వినాశకరములనియు, షరతులను మినహాయింపులను ఏమియులేకుండ సంయుక్త నియోజకవర్గము లేర్పరచవలయుననిరి. ఈ మహాసభయందు మౌలానా మహమ్మదలీ, మోతీలాల్ గారల మరణమునకు సానుభూతియు, పన్నెండువేల మహమ్మదీయులు చెఱసాలలకు వెళ్లినందుకు కృతజ్ఞతయు, గాంధీ ఇర్విన ఒడంబడిక ప్రకారము దొరతనమువారములు చేయు లేదనియు, ఇటీవల జరిగిన మతకలహములకు చింతయు వెలిబుచ్చుచును నాలుగు తీర్మానము లంగీకరింపబడెను. ఇంకను పెక్కు తీర్మానము లాలోచింపబడెను.

సికిందరాబాదు

ఆదిహిందూసభ వార్షికోత్సవము

మేజరు ఎచ్. జి. రిపెట్ కార్నకుగారి యాజమాన్యమున జరుగుట

సికింద్రాబాదు ఏప్రిల్ ౨౩:— నేటి [illegible] కాలము ౫-౩౦ గంటలకు [illegible] సికింద్రాబాద ఆదిహిందూసభ [illegible] ఉత్సవము [illegible] గారి అండదు [illegible] మేజరు ఎచ్. జి. రిపెట్ కార్నక్ ఐ. ఎ గారి యాజమాన్యమున సమావేశ మయ్యెను. ఈ సభకై ప్రత్యేక [illegible] పెక్కు [illegible] సభా [illegible] వివిధములగు [illegible] పతాకములతో [illegible] బడియుండెను. [illegible] బాలభటులు [illegible] నియమింపబడియుండిరి. సభ [illegible] ఆదిహిందూ స్త్రీ పురుషులు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తీసికొని వచ్చిరి. సభా మందిరములో [illegible] ప్రవేశ [illegible] జరిగెను:

శ్రీ [illegible] గారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెలుపుచున్నాము [illegible] సభా ముద్దేశములపై [illegible] తెలిపిరి

[illegible] [illegible] [illegible] [illegible] తెలిపిరి. శ్రీ [illegible] స్వామిగారు [illegible] జరిపిరి

తదుపరి శ్రీయుత [illegible] స్వామిగారు [illegible] [illegible] ఆదిహిందూ [illegible] [illegible] [illegible] ఉపన్యసించిరి,

ఆహ్వానితులు సభోద్దేశముల తెలుపుచు [illegible] వెలిబుచ్చిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెలిపిరి. ఆదిహిందూ సంఘమునకు [illegible] [illegible] కృతజ్ఞత తెలిపి [illegible] [illegible] చేయబడెను.

(హైద్రాబాదు న్యూసు సర్వీసు)

'ప్రభుత్వమునకు కఠినవిధాన పద్ధతులు తొలగలేదు'

సత్యాగ్రహము జరుపవలసిన అవసరము కలిగినచో నందుకు సిద్ధముగా యుండవలయును.

[illegible] గాంధీగారు [illegible] సందర్భమున [illegible] [illegible] ఈ విషయమును నేను [illegible] సందర్భములను సరిగా [illegible] చెప్పగలను మరల [illegible] దొరతనము వారు తమవర్గముల [illegible] ప్రజల కింకను [illegible] లేదని [illegible] [illegible] దొరతనమువారి కింకను తొలగలేదని నేను [illegible] చెప్పగలను. మీరు నిద్రపోగూడదు. మరల సత్యాగ్రహము జరుపవలసిన అవసరము కలిగినచో నందులకు సిద్ధముగానే యుండవలెను. మరల సత్యాగ్రహము జరుపవలసిన [illegible] [illegible] [illegible] [illegible] సమరము [illegible] [illegible] భారత దేశముల విదేశవస్త్ర [illegible] [illegible] జరుగ వీలులేదు. [illegible] జేసి [illegible] సంపాదించవలెనని [illegible] చెప్పిరి'

గోలకొండపత్రిక
ప్రజోత్పత్తి నామ సం॥ర వైశాఖ శు॥
శనివారము

వోటింగు హక్కు

ఢిల్లీ మ్యునిసిపాలిటీవారు స్త్రీలకు వోటింగు హక్కు నొసంగుటెంతయు సమంజసముగనున్నది. స్త్రీలు అబలలు కారు. గత అవతార సత్యాగ్రహ చరిత్రయే చాటుచున్నది. ప్రస్తుతముకూడ పికెటింగు జేయుటకు స్త్రీలే అర్హులని గాంధీ మహాత్ముడు సూచించెను. నరీమణులు జాతీయోద్యమమునందు వాలంటీర్లుగ తోడ్పడగలరు. ఇట్టి నారీ రత్నములకు పురుషులతో సమానముగ వోటింగు హక్కు నొసంగుట ప్రశంసనీయము.

ఈ సందర్భమున నొక విషయము గమనించవలసియున్నది. నిజాం రాష్ట్రమునందు పురుషులకే వోటింగు హక్కు లేదు. శాసన సభలకే కాక స్థానిక స్వపరిపాలనా సంస్థలగు పురపాలక సంఘములకును లోకలు బోర్డులకును గూడ ప్రతినిధుల సంపుటకధికారము లేదు. బ్రిటిషు ఇండియాలో స్త్రీలకు తగిన అధికారము లొసగబడుచుండ మన రాష్ట్రమునందీ విషయము గూర్చి ప్రభుత్వమువారు శ్రద్ధ వహించకుండుటేల? బ్రిటిషు ఇండియాలోని స్త్రీలకున్న యోగ్యతయైనను ఇచటి పురుషులకు లేదా? ఏరివాలో సంఘములకైనను ప్రత్యేకముగ ప్రతినిధుల నెన్నుకొను హక్కు లేక నీ రాష్ట్రమును అభివృద్ధి చెందుచున్నదనియు, పూర్వపు హైదరాబాదు కావనియు, కౌండుబిబిలు సభాప్రతినిధులును, అర్థిక శాఖామంత్రులును అగు సర్ హైదరు నవాజజంగు బహాదరు తెలిపిన విషయము మెంతవరకు సమంజసమైనదో యూహించుడు. పూర్వము లోకలు ఫండు సంబంధ శాసనము చేయునపుడు, ప్రస్తుతము విద్యావంతులు లేనికారణమున ఎన్నికల పద్ధతి అమలులో నుంచలేదు. "ఈ విషయమును ఆలోచింపబడును" అని ప్రభుత్వమువారు సూచించిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపనము చే విద్యావంతుల సంఖ్య హెచ్చినది. ప్రభుత్వమువారే గ్రహించుచున్నారు. అట్లు గూడ వోటింగు హక్కు నొసగకుండుట కారణము దురూహ్యము.

ఈ యిరువదియవ శతాబ్దమున ప్రపంచములో నెచటనైనను నిరంకుశ పరిపాలనమునకు తావులేకుండ యగుచున్నది. స్థానిక స్వపరిపాలనా సంస్థలగు పురపాలక సంఘములు లోకలు బోర్డులు, ప్రజాప్రతినిధుల హస్తముల యందున్నవి. కాని మన రాష్ట్రమునందువలె ప్రభుత్వాధికారుల చేతులలోని వారియధికారములోని వీండిలేవు. తుదకు యోడి సంస్థానమగు మైసూరునందు ప్రజాప్రతినిధులు గల శాసన సభయు పురపాలక సంఘములును గలవు. ఈ రాష్ట్రము స్వదేశ సంస్థానములలో నాయకమణియని చెప్పబడుచున్నది. కాని యిచటి పరిపాలనా పద్ధతులను బట్టిచూడ

మా చందాదారులకు మనవి

మా గోలకొండ పత్రికయొక్క ౫వ సంవత్సరము తేది ౧ తేదితో ముగియుచున్నది. మీయందరి యాదరణముచే నింతవరకు నిర్విఘ్నముగా పత్రికను నడుపగలిగితిమి. ఇప్పుడు తమతో మనవి యేమనగ తామందరును పూర్వమువలెనే మమ్ము ప్రోత్సహింపవలయును. ప్రోత్సాహమనగా పత్రికకు పూర్వమువలెనే చందాయిచ్చుట. ఇంతే కేవల మింతటితో నిలువక తామందఱు తమ మిత్రులను చందాదారులనుగా చేర్ప ప్రార్థితులు.

సంవత్సరమునకు సుమారు ౧౦౦ సంచికలు పత్రికలు తమ సన్నిధికి వచ్చును. చందా పది రూపాయలు మాత్రమే. ఈ రాష్ట్రములోని ఇతర పత్రికలతో మా పత్రికను పోల్చి చూచి నిష్పక్షపాతముతో విమర్శించి చూడుడు. దినపత్రికలని పేరుపెట్టుకొనిన పత్రికలు మా పత్రిక కన్న నెక్కు విశేషమో మీరే గమనించుడు. మరియు ప్రతి పత్రిక సుమారు ౧ అణా విలువ. అనగా వారమునకు మీరు రెండణాలు మా పత్రికకు వ్యయము చేయుదురు. ఇతమాత్రము వ్యయము చేయుట కష్టమగునని కాదు. మా ఖర్చులు, భారములు ఎంత గలవో మీకే తెలియును. టపా టికెట్ల వ్యయము హెచ్చించగా కొన్ని పత్రికలు తమ చందాను హెచ్చించెను. మేమే మియూ నట్లు చేయలేక.

౫ సంవత్సరముల యాంధ్రుల మేలుకొఱకిది యొక్కటే వార్తాపత్రికగా నిలిచినది. ఈ పత్రిక కేవల మొక్క సంఘమునకే యున్నదని యెవరును నిరూపించజాలరు. అన్నిజాతులను, అన్ని సంఘములను సమాన దృష్టితో నీ పత్రిక చూచుచున్నదని యీ ౫ సంవత్సరములనుండి మా పత్రికా పాఠకులు గుర్తించియున్నారు. కావున మేము మీయందరి సహాయము కోరుచున్నాము. ప్రతి చందాదారుడును కనిష్ఠమొక క్రొత్త చందాదారుని చేర్చవలెనని మేము ప్రార్థించుచున్నాము. ఇతమాత్రపు సహాయము మీరు చేయజాలరా? అవశ్యము చేయగలరు అని మా దృఢవిశ్వాసము. కావున యుదాసీనులుగా జూడక తాము తప్పక తమ ధర్మమును నెరవేర్తురని మనవి

ఇట్లు
వ్యవస్థాపకుడు

ఈ నాయకుల శక్తుల కలదో లేదో చెప్పుటకు సందేహించుచున్నాము.

మా రాజకీయ శాఖామంత్రులు ఢిల్లీమ్యునిసిపాలిటీ తీర్మానమును తెలిసికొనెదరు గాక! అటు పిమ్మట కౌంటు కేసెలు మహాసభయందని, ౧౯ దినము నగరములో జరిగిన విందుల సందర్భమున నిజాంరాష్ట్ర ప్రతినిధివర్గము నివేదించిన విషయములను స్మరించుకొనెదరు గాక. ప్రస్తుతపరిస్థితులకును ప్రతినిధి వర్గము నడిపిన వాక్యములకును ఎంతవరకు సమన్వయము గలదో తేటపడగలదు.

ఇకనైనను దయామయులగు మా ప్రభుత్వమువారు ప్రజల హక్కులనొసంగుటకు కాలక్షేపము చేయరనియే మేము తలంచుచున్నాము. నిజాం రాష్ట్రమునందు ప్రజారంజకమైన పరిపాలనము గలదని పూర్వమునుండి ప్రతీతి గలదు. అట్టి ఖ్యాతికి భంగము కలిగించరనియే దేశీయులు నమ్ముచున్నారు. దేశీయుల విన్నపమును ప్రభుత్వమువారెంతవరకు సార్థకపరచెదరో చూచెదముగాక!

ఆర్కియాలజీ శాఖా నివేదిక

౧౯౨౭–౨౮ వ సంవత్సరము నివేదిక ౧౯౩౧ లో వెలువడినది. తుదకు వెలువడుటయే విశేషము. ఈ నివేదికా కాలములో మన ఆసారె ఖదీమా వారు చేసిన పని యేమనగా

౧. శాఖాధ్యక్షులు సంవత్సరములో ౪౫ దినములు నాలుగు జిల్లాలలో దౌరాచేయుట.

౨. నల్లగొండ పానగల్లులో ప్రాచీన కట్టడములు తనిఖీ చేయుట.

౩. ఎల్లోరా, ఖుల్దాబాదు, దౌలతాబాదులలో కొన్ని రిపేరీలు చేయుట

౪. ఇస్లాం సంబంధమగు ౧౧ శాసనములు రాయచూరులో దొరికించుకొని వచ్చుట

౫. హిందువుల సంబంధమగు శాసనములు—రెండే— దొరకించుకొనుట

౬. కొన్ని నాణెములు సంపాదించుట

౭. నాలుగైదు పుస్తకములు అచ్చువేయుట. కొన్ని పటములు తీయించుట. సుమారు ౫౬,౦౦౦ రూపాయలు ఖర్చుపెట్టుట

ఇవి మన శాఖవారు ఒక్క సంవత్సర కాలములో చేసినపని. ఈ పనిని మేము ప్రశంసించజాలము. ౧౧ పార్సీశాసనములు, రెండుమాత్రమే తెనుగు శాసనములు వీరు సంపాదించిరి అనిన నవ్వువచ్చుచున్నది. కావుననే మొన్నటి ద్వితీయాంధ్ర సభలో ఆర్కియాలజీవారు చేయుపనినిగురించి సభ్యులు తమ యసంతృప్తిని గనబఱచిరి. శాసనములు సంపాదించుట కష్టముగాదు రోజులను ముసలమ్మ చేయునంతకాలములో నెన్ని రోజులుచేసిన అన్ని శాసనముల ప్రతులు తీసికొనవచ్చును. ఇంతేయకాక ఏడాదికి రెండు హిందూ శాసనములు సంపాదించిన వానిని చదివి పరిశోధించి విమర్శించు పండితులే యీ రాష్ట్రమున లేనట్లున్నది. ఎంత గొడ్డుపోయినదో యీ దేశము. అందుచేతనే ఈ శాఖవారు వీనిని పరీక్షించుటకై బయటివారికి పంపుదురు. ఈ నివేదికలో కృష్ణమాచార్యులు అను బ్రిటిషు ఇండియా పండితునిచేనొక శాసనము పరిశీలింపజేసి అచ్చువేసినారు. పూర్వపు నివేదికా కాలములందు కూడ భండార్కరు, బార్నెట్, కృష్ణశాస్త్రి, నరసింహాచార్య, కృష్ణమాచార్లు (అందరు బయటివారే) ఇటివారి

చేసి తయారుచేయించినారు. కేవలగుశాసనములు తండ్రోప తండములుగా నుండుటచేత ఆర్షశాఖ వారొక ఆంధ్రపరిశోధకుని నేర్పాటు చేయవలసి యుండిరి. కాని వారికీయభిప్రాయ మేల స్ఫురించ లేదో తెలియదు. లేక స్ఫురించియుండినను "మే ... పాలీసా ... శాసనము లేకిదా పమ్మకూర్చుట. ఇంత మాత్రమునకు ఒక బ్రాహ్మణుగారితో నేమగని" అని యూహించి యుందురో యేమో యెవరి కెరుక?

రైల్వే కార్మికుల అసంతృప్తి

నిజాం రైల్వేకార్మికుల యిక్కట్లింకను తొలగలేదు. రైల్వే శ్రీనిజాం ప్రభుత్వమువారి యాజమాన్యము నకువచ్చి ఒక సంవత్సరము గడచి పోయెను. ఈ యిడవ వీరుకార్మికులయెడ సానుభూతి వాక్యములు గనబరచియే కాలము గడపుచున్నారు. కార్మికుల మొఱ అరణ్యరోదన మగుచున్నది కార్మిక సంఘమునందు వాల్గొను రైల్వే ఉద్యోగులు అధికారుల తీవ్రదృష్టికి గురియగుచున్నారు. ఇంతేగాక కొందఱు ఇదియే నేరముపై పదభ్రష్టులు గావింపబడిరని తెలియుచున్నది. ఈ స్థితి శ్రేయోదాయకము కాదు. కార్మికుల సంతృప్తిపరచుటయే రైల్వే అధికారుల విద్యుక్తధర్మము. లేనిచో పరిస్థితులు తీవ్రరూపముదాల్చ నగుటలో నాశ్చర్యమేమి? ఇకనైనను రైల్వేబోర్డు వారు శ్రద్ధవహించెదరా?

నల్లగొండ

(స్వకీయ విలేఖరి)

ఆర్యసమాజ వార్షికోత్సవము

ఇచట ఏప్రిల్ ౧౨, ౧౩, ౧౪ తేదిలయందు ఆర్యసమాజ వార్షికోత్సవము జరిగెను. ఈ మూడు రోజులు సాయంత్రమారుగంటలనుండి తొమ్మిది గంటలవరకు ఉపన్యాసములు భజన జరిగినవి. మొదటిరోజు పండిత చంద్రభాను జీ ధర్మదేవుజీగారలు, వైదిక ధర్మముగూర్చి యుపన్యాసము లొసగిరి. రెండవ దివసము రామచంద్రజీగారు వైదిక సిద్ధాంతము పైన నుపన్యసించిరి. శ్రీమతి జీగారి ... జన కూడ జరిగెను.

మూడవదినమున పండిత రామచంద్రజీగారు పరమాత్మ జీవాత్మ ప్రకృతిగూర్చి అనేక దృష్టాంతరములతో గంభీరోపన్యాసము నొసగిరి.

వాల్మీకి సా॥ ప్రతిఘటనము

రామచంద్రజీగారుపన్యసించిన పిదప ఒక మౌల్వీ సా॥ లేచి పండితజీని వాదమునకు దిగుటకై కోరిరి. రామచంద్రజీగారు ఇందుకొఱకై ప్రత్యేకసభ యేర్పాటు చేయవలయునని తెలిపిరి. సభయందున్న ఆర్యులు మౌల్వీగారు ప్రశ్నలు వేయకదని చెప్పిరి. అంత భజన జరిగిన పిమ్మట సభ ముగిసెను.

ఈ సభలన్నిటియందు సుమారు ౧౫౦౦ శ్రోతలు హాజరైయుండిరి. వీరిలో అన్ని మతములవారుండిరి. మూడవదివసము స్త్రీలుకూడ వచ్చిరి. వీరు శాంతిపూర్వకముగ వినిరి.

స్థానిక వార్తలు

జాతీయపతాక వందనోత్సవము

సికింద్రాబాదు నగర జాతీయ పతాక వందనోత్సవము ఏప్రిల్ ౨౮ వ తేది ఆదివారము నాడు జరుగునని తెలియుచున్నది.

(ఎచ్. ఎల్. ఎన్.)

రైల్వే కార్మికుల సమావేశము

గత సోమవారము నాడు సికింద్రాబాదు నందలి క్లైడు హాలులో శ్రీధరనాయుడు బారట్లా గారి యాజమాన్యమున రైల్వే కార్మికుల సభ జరిగెను. నాటి ముఖ్యోపన్యాసకులగు డి టి రావుగారు శ్రేడు యూనియను ఉద్యమమును, దాని యుద్దేశములను వివరించిరి. నిజాం రైల్వే కార్మికుల కష్టములను నివారించుటకై కార్మిక సంఘము ప్రయత్నించునని తెలిపిరి. ఇటీవల పదభ్రష్టులైన క్లార్కు అగు ఎ డి శ్రీనివాసగారు తమను తొలగించిన కారణములను వివరించిరి. కొన్ని పైతిక సహాయమును కోరిరి. అనంతరము దీనిని తీర్మానము ప్రవేశపెట్టగ సభవారిచే ఏకగ్రీవముగ నామోదింప బడెను —

"శ్రీనిజాం రైల్వే కార్మిక సంఘమువారు రైల్వే అధికారులను రైల్వే కార్మికులలో వ్యాపించియుండు అసంతృప్తిపై శ్రద్ధవహించుటకై కోరుచున్నారు. ఇంజినీరింగు శాఖలోని ఇనుపదుకాణాలను తొలగించి వందలకొలది తీవ్రముగ అసమ్మతి గలవారము చున్నారు. ఇంతియుగాక ఏజెంటుగారు వెంటనే నిష్పక్షపాతముగ విచారణ గావింప వలయునని కోరుచున్నారు"

అనంతరం అధ్యక్షులు సమయోచిత వాక్యములతో సంఘమును జేరి తమ శక్తిని హెచ్చింప వలయునని సూచించిరి. కృతజ్ఞతావందనముల పిమ్మట సభ ముగిసెను.

మరియొక సమావేశము

బుధవారము నాడు సాయంత్రము లాలాగూడెము కైండాశవనమందు డి ... రావుగారి యాజమాన్యమున సభ జరిగెను. అధ్యక్షులు సుమారొక గంట గంభీరోపన్యాసమొసగిరి. రైల్వే అధికారులను కార్మికులను, సంబంధము మొత్తముమీద అంత తృప్తికరముగ లేదని తెలిపిరి. ... రైల్వే ఏజెంటు గారితో నాడు జరిగిన సంభాషణను సూచించుచు ఏజెంటుగారు సానుభూతి ... చెప్పిరి. ... వారియోగ్యతలను ... ఇదే విధముగ వంటలు ... పని గంటలు ఇతర శాఖల ... సమానముగ చేయుటకు వీలుగలదని సూచించిరి. త్రైమాసిక ... గారు ప్రయత్నించవలయునని కోరిరి. ... దానిని ఆలోచనయందున్నదని తెలియ జెప్పిరి.

మహారాజా బహాదూరు

మహారాజా సర్ కిషన్‌ప్రసాదు బహాదురు బుధవారము నాడు రాత్రి ఊరునకు వెడలిరి.

వ్యవసాయ శాఖోపాధ్యక్షులు

సుందరప్ప ఎస్. కర్ణాను బి ఏ గారు వ్యవసాయ శాఖోపాధ్యక్ష పదవి చార్జి పుచ్చుకొనిరి. వీరును, అధ్యక్షులగు నిజాముద్దీన్ హైదరు సా॥ సంగారెడ్డికి దౌరా వెడలిరి. మేనెల ౧౫ వ తేదిన తిరిగి వచ్చెదరు.

సమాశ్వాసనిక సభ

బుధవారమునాడు సాయంత్రము సెంటు జార్జి జెమ్నాజియం హాలు హైదరాబాదునందు శ్రీ శేషయ్యంగారి ... హాలుగారి స్మారక సభ జరిగెను. హైదరాబాదు, సికింద్రాబాదు వై. ఎం. సి ఎ సభ్యులును మిత్రులును, వచ్చియుండిరి. రామచంద్రనాయుడు బారట్లా గారధ్యక్షత వహించిరి. అధ్యక్షులు హాలుగారు రెండు సంవత్సరములు చేసిన కార్యము నగ్గడించుచు నిజముగ వీరు జాతీయ నాయకులని నుడివిరి. వై. ఎం. సి, ఎ ప్రధాన కార్యదర్శులగు ఎస్ జె ఓ బెడుగారు హాలుగారు గ్రామ పునర్నిర్మాణమునకై చేసిన సేవను వివరించిరి. అనంతరము సంతాపసూచక తీ...

నిజాం ప్రభువు విరాళము

మహోన్నత వహించిన శ్రీ నిజాం ప్రభువు గారు ఇర్విన్ జ్ఞాపక నిధికి ఆయురువేద ... వి రాళి ... మిచ్చిరి.

వ్యవసాయ పరిశోధక సంఘ సభ్యులు

ఇంపీరియల్ వ్యవసాయ పరిశోధక సంఘమునకు నిజాం ప్రభుత్వము యొక్క భూమ్యాదాయ శాఖ మంత్రులును వ్యవసాయ శాఖాధ్యక్షులును పశుచికిత్సా శాఖాధ్యక్షులును, సభ్యులుగా రాజ ప్రతినిధి గారిచే నియమింపబడిరి.

రాజస్వామి జన్మ దినోత్సవము

గత ఆదివారము సాయంత్రము ౭ గంటల నుండి ౧౦ గంటల వరకు శ్రీయోగి రామస్వామి అప్పదర్శి దయాళుగారి జన్మదినోత్సవము సీతారాంబాగు దత్తాత్రేయ కొండపై జరుపబడినది. జీ మల్లేశరావు భాష్యం వరిపేరులు, లక్ష్మణదాసు, పలరామజీ గారలును, మరికొందఱును, ఉపన్యసించిరి. వివిధ భజన మండలులు భజన గావించిరి. హైదరాబాదు సామాగ్రమ మండలివారు సభికుల ఉపహారముచే సత్కరించిరి.

సంస్కృత గ్రంథాలయ స్థాపనోత్సవము

సికింద్రాబాదు వందు లాలాసుకి శంకర మాసిరము ఆవరణమున లాలా మున్నాలాలు ఖుష్ హాలచందు గారిచే సంస్కృత గ్రంథ భాండాగారము నెలకొల్పబడెను. ఈ సందర్భమున ఏప్రిల్ ౧౪ వ తేది ఆదివారమునుండి ౧౯ వ తేది గురువారము వరకు ప్రతిరోజు ఉదయము ౭ గంటలకు గణపతి పూజ నవగ్రహజప వేదపారాయణ రుద్రాభిషేకములు జరుపబడెను. నిన్న (శుక్రవారము) ౧౦ గంటలకు గృహప్రవేశము, గ్రంథస్థాపనము, సరస్వతీ పూజ మున్నగునవి జరిగెను. నేడు బ్రాహ్మణ భోజనము జరుగును. రేపు సాయంత్రము ౫ గంటలకు విద్వత్సభా వాఖ్యానములు జరుగును. రాత్రి హరికథా కాలక్షేపము జరుగును.

హైదరాబాదు టీచరు

హైదరాబాదు టీచరు పత్రిక యొక్క ఠరాకు ప్రకారం నిజాం రాష్ట్రములోని పాఠశాలల కొఱకుటకై ఖరీదు చేయుటకు మంజూరీ ఇవ్వబడినది.

నల్లగొండ నాజం అదాలతు

మౌల్వీ అబ్దుల్ సలాం సా॥ కు ఖుర్దాదు నెల ౧ తేది నుండి అమర్దాదు నెల ౨౦ తేది వరకు సెలవు ఒసగబడినది. వారి స్థానమున నల్లగొండ ముస్సిఫులగు అబ్దుల్ హమీదు ఖాన్ సా॥ పని చేయుదురు. వీరి బదులు మహమ్మదు హుసేన్ సా॥ సిద్దికీ ఎం ఎ ఎల్ ఎల్ బి నియమింపబడిరి.

కామిరాతు మోతెమదు

నవాబు అలీనవాబు జంగు బహాదురు సెలవుపై అంజనాకారమునకు పోనున్నారు. కొత్త ప్రేయినేజా కార్యదర్శి అగు నవాబు శేరాదతు జంగు బహాదురు తమ పనితోపాటు ఈ పనిగూడ నిర్వహించ వలయునని శ్రీనిజాం ప్రభువుగారాజ్ఞాపించిరి.

హాడీగారు

బాయి స్కౌటు కమిషనరగు ఎం హాడీ సా॥ ఎం ఎ నవాబు సాలార్‌జంగు బహాదురు యూరోపు సంచారమునందు వెంట నుండెదరు.

చక్రవర్తి జన్మ దినోత్సవము

జార్జి సార్వభౌముని జన్మదినోత్సవము విశేషముగ డియాలో జూను నెల ౩ వ తేదిన (... తేదిన) జరుపబడును. కాన నాడు నిజాం రాష్ట్రమునందు కూడ సెలవు దినముగ నిర్ణయింప బడినది.

విద్యాశాఖ ప్రకటన

వేగు వ్యాధి కలన మూసివేయబడిన పాఠశాలలను వేసంగి సెలవు లొసగబడినవియు, మూయబడని పాఠశాలలకు ఖుర్దాదు నెల ౨౦ వ తేదినుండి వేసంగి సెలవు లొసగబడునవియు విద్యాశాఖాధ్యక్షులు ప్రకటించిరి.

హైదరాబాదు వైద్య సంఘము

గత శుక్రవారము సాయంత్రము ౫_౩౦ గంటలకు ఉస్మానియా జనరలు ఆసుపత్రియందు హైదరాబాదు వైద్య సంఘ సమావేశము జరిగెను. ఇందు కార్యదర్శి సమర్పించిన నివేదిక అంగీకరింప బడెను. రాబోవు సంవత్సరమునకు దిగువ కార్యనిర్వాహకు లెన్నుకొనబడిరి.

అధ్యక్షులు —కర్నలు జె వార్మెలా నాకను గారు
ఐ. ఎం. ఎస్.

ఉపాధ్యక్షుడు —మేజరు సయ్యదు అలీ సా॥ ఎం బి సి ఎం

గౌరవ కార్యదర్శి కోశాధ్యక్షులు { డాక్టరు వి ఎల్. చీనాయి గారు

పత్రికా సంపాదకులు —డాక్టరు ఎస్. ఎ ... సా॥

వివిధవార్తలు

గాంధీ మహాత్ముడు

గాంధిమహాత్ముడు ఈ నెల ౨౨ వ తేదిన బార్డోలి స్వరాజ్య ఆశ్రమమునకు చేరెను. ౨౪ వ తేది మాడుర్ఘామము లకు ప్రభుత్వమువారిచే విక్రయింపబడినట్టి భూభాగములతో ఒక గంటసేపు సంభాషించెను. ఈ భూములను కొనిన వారు కలవరమొనట్లు చెప్పి ప్రజలు రైతులు శాంతముతో నుండి తమపనులు జేసికొనుటకై రైతులకు బోధించెనని తెలియుచున్నది. భూములు కొనిన వారికి నివేదించిన మహాత్ముడు రైతులకు నమస్కారము సలిపెను.

రైతుల గృహముల నిర్మాణము

బార్డోలియందు సర్దారు పటేలుగారు వచ్చిన విజా కంటకోద్యమ సందర్భమున వెడలిపోయి వచ్చిన ప్రసిద్ధమైన రైతుల గృహముల శంకుస్థాపనము గావించిరి.

విల్లింగ్టన్ ప్రభువు

నూతన రాజప్రతినిధియగు వీరు వచ్చిన వెంటనే నెల ౧ తేదిన ప్రమాణము చేసెదరు.

పెషావరు వీరుల స్మారకోత్సవము

గురువారమునాడు బొంబాయిలో కొన్నిచోట్ల మైదానమునందు పెషావరు వీరుల స్మారకోత్సవము జరుపబడెను.

నింబ్కారు హాచిన్సన్ విముక్తి

మీరఠు కుట్రకేసు యొక్క ఖైదీలగు హాచిన్సన్, నింబ్కారుగారలు అలహాబాదు హైకోర్టులో అప్పీలు దాఖలు చేసియుండిరి. వీరిరువురు కొన్ని షరతులతో జామీనుపై విముక్తులు చేయబడిరి.

ఢిల్లీలో ౧౪౪ సెక్షను

ఢిల్లీ సందర్భమున ఢిల్లీయందున్న పరిసర ప్రాంత ములయందును, కోర్టులు, పోలీసు, చెప్పు ఇతర జనసమూహ ములయందు గుమిగూడుట విక్రయించుటయును నిషేధించబడెను. క్రమముగా ప్రాతఃకాలము ౧౪౪ సెక్షను ప్రకారము ఢిల్లీ కమిషనరు ఉత్తరువు గావించెను. వెయ్యిమంది ఇట్టే యుత్తరువు గావించబడెను.

వాడిపల్లి అరెస్టు

వాడిపల్లి కేసు సందర్భమున ఈనెల ౨౦ తేది నరసి ౨౨ గురు అరెస్టుచేయబడిరి. దురిశోధనముచేయబడిన మన్నారని తెలియుచున్నది.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము

వ్రిప్రిలు నెల ౨౦ తేదిన మద్రాసు నగరమునందు ఆంధ్ర మహాసభా భవనమున కోటేశ్వరరావు పంతులుగారి అధ్యక్షత క్రింద సభ జరిగెను. ఇందు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకై దేశమందు ప్రచారము గావించి, అందులకై తగిన ప్రయత్నము గావించుటకుగాను, ఒక సంఘము నియమింపబడెను.

స్త్రీలకు వోటింగు హక్కు

ఢిల్లీ మునిసిపల్ సభవారు స్త్రీలకు వోటింగు హక్కు ను ఈవిధముగా నిచ్చుటకు అంగీకరించిరి. వోటు వేయదగిన స్త్రీలయొక్క అర్హతలు క్రింద నివ్వబడినవి.

౧. నవంబరు ౧ తేదినాటికి ౨౧ సంవత్సరముల వయస్సు కలిగియుండవలెను.

౨. ౫ రు ౨౦ లు అద్దె చెల్లించగల యిల్లునందు ఖాయముగా యుండవలెను.

౩. నవంబరు ౧ తేదికి ౬ నెలలు పూర్వము ఢిల్లీలో నివాసము కలిగియుండవలెను

౪. పన్నుచెల్లింపువారైయుండవలెను

౫. ఎన్నికలకు ముందు గతించిన సంవత్సరములో యిచ్చుచెల్లించినట్టి వారికి ఆమె భార్యయు సమ్మతి కైన యీ హక్కు సంభవించును.

౬. మెట్రిక్యులేషను పరీక్షయందుత్తీర్ణురాలై యుండవలెను.

మునిసిపలు నిబంధనలు అర్హతను కలుగా నుండుట ను ఉద్దేశమైన అర్హత అగుదురు

మణిలాలు కొఠారీగారి అరెస్టు-విముక్తి

మణిలాలు కొఠారీగారు కర్తియావాడనుండి వ్రిప్రిలు ౨౧ వ తేది రాత్రి అహమదాబాదునకు వచ్చిరి. రాగానే వెంటనే రైలులో చట్టమునకింద పోలీసువారు అరెస్టుచేసిరి. కొఠారీ గారు అహమదాబాదున నివసించుచుండగా, రమ్మాపురములో పోలీసువారు కలుసుకొని మీకొరకు చేయబడిన బహిష్కారపు ఉత్తరువు తిరిగి రద్దుచేయబడలేదు గాని బ్రిటిషుయిండియా నందు అడుగుపెట్టగానే మిమ్ములను అరెస్టు చేసెదరు. అని పోలీసువారు తెలిపిరి.

వ్రిప్రిలు ౨౨ తేది మధ్యాహ్నము మణిలాలు కొఠారీ గారిని జిల్లా మేజస్ట్రేటు యెదుటకు తీసుకొని వెళ్లిరి. జామీను యిచ్చెదరా? అని మేజస్ట్రేటు అడిగెను. కొఠారీగారు నేను పశ్చాత్తాపము చెంది సాయంకాలముం వరకు ఉత్తరువును పంపెదను అని మేజస్ట్రేటు ఆజ్ఞాపించెను.

మణిలాలు కొఠారీగారిని, వెంటనే విముక్తుల చేయవలెనని బొంబాయి దొరతనమువారు ఆజ్ఞాపించుటచే కొఠారీ గారిని విముక్తులచేసిరి.

అమానుష కృత్యము

బీహారులో చాలనుప్రాంతమందు ఘోర కృత్యము జరిగి నట్లు తెలియుచున్నది. గంగరాము అనువాడు తన భార్య తల్లి నహాయముతో తన కోడలి కాళ్లు చేతులు కట్టి బట్టలు విప్పి మిరపకాయలు బాగ పెట్టి కాలిన ఇనుప గడియలతో వంటకము చేసెను. ఆబాల కేకలు విని చుట్టుపట్టువారు వచ్చి రక్షించిరి. ఆమెకు ౧౬ ఏండ్లువయస్సుగా ఆమెకొక్క విద్యాభ్యాసము చిన్న వాడని తెలియుచున్నది. ప్రస్తుతము పంచాయతీవారి విచారణ జరుగుచున్నది. గంగరామును కులమునుండి బహిష్కరించిరి.

ముస్లిం రౌండుటేబిలు సభ

లాహోరునందు ఈనెల ౨౦ తేదిన సర్ మహమ్మదు షఫీగారు ఒక విజ్ఞప్తిని ప్రకటించిరి.

"గాంధిగారు కోరినరీతిని మహమ్మదీయు లందరును కలిసి తమ వ్యవహారము గాంధిగారి కెరిగించుటకు ముస్లిం రౌండుటేబిలు సభను జరుపదగును.

సర్ ఆలీ ఇమాం, డాక్టరు ఎం. ఏ. అన్సారీగారు జాతీయ మహమ్మదీయుల పక్షమునను, ఎం. ఏ. జిన్నాగారు భారత ముస్లింలీగు పక్షమునను, ఆగాఖాను, మౌలానా షౌకతాలీ, మౌలానా మహమ్మదు యిస్మాయిలు ఖాను, మౌలానా షఫీ దావూదీగారు భారత ముస్లిం కాన్ఫరెన్సు పక్షమునను, కిఫాయితుల్లా వంటి జమియతుల్ ఉలేమా పక్షమునను, సర్ అబ్దుర్రహీం, సర్ మహమ్మదు ఎక్బాలు, సర్ అబ్దుల్ ఖయ్యూం, అబ్దుల్లా హారూను, ఏ. హెచ్. గజనవిగారు మహమ్మదీయుల జనసంఖ్య హెచ్చుగానున్న రాష్ట్రముల పక్షమునను యీ ముస్లిం రౌండుటేబిలు సభలో పాల్గొనదగును. వివిధ రాజకీయ పక్షముల వివరములను తెలుపు తప్పక అన్ని విషయములలోను అన్ని పక్షములవారును యేకీభవించియే యున్నారని జాతీయవాదుల సభలోను ముస్లిం లీగు సభలోను ముస్లిం కాన్ఫరెన్సు సభలోను చేయబడిన తీర్మానములవల్ల స్పష్టపడుచున్నది. జిన్నా, ఆగాఖానుగార్ల అభిప్రాయములను తరువాత మాలవ్య గ్రహించదగును.

సరోజినీదేవికి సన్మానము

బొంబాయిలో వ్రిప్రిలు ౨౦ తేది మధ్యాహ్నము శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి అధ్యక్షత క్రింద కౌన్సిల్ హాలులో జరిగిన సభలో సరోజినీదేవిగారికి సన్మానపత్రము సమర్పింపబడెను. కన్యాకుమారినుండి సరోజినీదేవిగారు చేసిన దేశసేవయు స్వార్థత్యాగమును ప్రశంసింపబడెను. దానికి సరోజినీదేవిగారు యీవిధముగా జవాబిచ్చిరి —

"భారత మహిళామణులు భువనము త్యాగము నాశ ర్చె భారతదేశ భాగ్యమును వృద్ధిచేయుదురు. నాకిచ్చిన గౌరవ వారి పక్షమున నేను దీనిని స్వీకరించుచున్నాను. మహాత్మాజీ నడుపుచున్న ఉద్యమమునందు సేవచేసి వారికి నేను ప్రారంభించుచున్నాను. ఆ దినమున అధికముగ ధనము కోరదగినది. ప్రాచీనకాలమునందలి భారతస్త్రీల మహిమాతిశయములను గూర్చి తెలుపుచు, తమ స్త్రీలను బోధించి తమ స్త్రీలను ఉన్నత భావములను కలుగజేయవలెను. ఈ దేశమున మరి కలహము లేకను అంతరించునందుకు నేను మిక్కిలి సంతోషించుచున్నాను. అనేకమంది విద్యార్థినులు పరీక్షలయందు ఉత్తీర్ణులగుట చూచి తమయొక్క కాలములను భారతమాతకు అర్పించుటకు సిద్ధముగ నుండవలెనని కోరెను."

స్వదేశ సంస్థానములు

మైసూరు

సంస్థాన ప్రజాహక్కులకూర్పు
మైసూరు సంస్థాన న్యాయవాదుల
తీర్మానములు
న్యాయవాదుల సమావేశము

బెంగుళూరునందీనెల ౧౯,౨౦ తేదీలయందు మైసూరుసంస్థాన న్యాయవాదుల సభ జరిగెను. ఇందు ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను:—

౧. ఫెడరలు రాజ్యాంగ విధానము ఆమోదకరము.

౨. రాష్ట్రములలోను, సంస్థానములలోను సమాన విధానము యేర్పరచుటకు వలెగాక సంస్థానములలోకూడ వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పవలెను.

౩. సంస్థానముల ప్రజలకు ఫెడరలు శాసనసభలో ప్రత్యక్ష ప్రాతినిధ్యముండవలెను. ఫెడరలు పౌరసత్వ హక్కులన్నియు గూడ నుండవలెను. రెసిడ్యుయరీ పవర్సు ఫెడరలు శాసనసభవారికే యుండవలెను. ఫెడరలు సుప్రీముకోర్టుకు లోబడి యుండవలెను.

ఖాదీయుత్పత్తి కేంద్రము

కడురుజిల్లా బోరనూరు వద్దను ఉత్పత్తికి చాల ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ బోర్డు అధ్యక్షులు దేశాభిమానులకు హాజరైన కొన్ని సౌకర్యములు ఇచ్చినందున ఈ బోర్డుచే నియమింపబడిన ఉపసంఘమువారు ఖాదీయుత్పత్తి కేంద్రమును స్థాపించుటకై నిర్ణయించిరి. ఇచట పత్తిని పండించబడును. సర్ ప్రఫుల్లచంద్రరాయిగారు ఈ కేంద్రము యొక్క ప్రారంభోత్సవము సలుపుటకై ఆహ్వానింపబడిరి. ఈ యుత్సవము మే నెల ౨ వ తేదిన జరుగును.

కడియవాడు

పోలీసువారొక బహిరంగసభను పశుబల ప్రయోగముచే చెదరగొట్టుట

కడియవాడు సంస్థానములోని బ్రోటాలు గ్రామమున పోలీసువారు బహిరంగసభను పశుబల ప్రయోగమువలన చెదరగొట్టుటచే అచటి కాంగ్రెసువాయకులలో నొకరగు పురుషోత్తమదాసు గారికి దెబ్బలు తగిలెను. అయన భార్యయును మరి యిద్దరు స్త్రీలును నిరశన వ్రతమును బూనిరి. మణిలాలు కొఠారిగారు సంస్థానాధిపతితో మాటలాడి సమాధానమును కలుగజేసిరి. అంతట వారు నిరశనవ్రతమును వదలిరి.

గాంధీమహాత్ముని అభిప్రాయములు

దైవ ప్రార్థనచే పర్వతములుకూడ కదులును

"నేను సంధిని, శాంతిని కోరెదను గాని సమరమును కోరను. శాశ్వతమగు శాంతిని నెలకొల్పుటకు నేను సర్వశక్తులను వినియోగించుచున్నాను" అని గాంధీమహాత్ముడు తెలిపెను.

గతవారము బొంబాయి నగరమున పత్రికా విలేఖరు లు గాంధిమహాత్ముని ప్రశ్నించగ వారీవిధముగ ప్రత్యుత్తర ము లొసగిరి:—

(౧) నేను సంధిని శాంతిని కోరెదనుగాని సమరము ను కోరను. నేను శాంతి ప్రియుడనుగాని సమర ప్రియుడను గాను. దేశమునందు శాంతిని శాశ్వతముగా నెలకొల్పుటకు నేను సర్వశక్తులను వినియోగించెదను. నా సహాయులందరు మగూడ అట్టి దీక్షనే కలిగియున్నారు

హిందూ మహమ్మదీయ సమస్య

(౨) హిందూమహమ్మదీయ సమస్య పరిష్కరింపబడి నచో గాని నేను రౌండుటేబిలు సభకు వెళ్ళజాలను.

(౩) మొదట నేను దానిని గూర్చి నేనిప్పుడేమియు ను తెలుపజాలను. హిందూమహమ్మదీయ సమస్య పరిష్క రింపబడుట అసంభవమని నేను స్పష్టముగా గ్రహింపగలుగు వరకును నేనేమియును నిర్ణయింపజాలను.

(౪) ప్రస్తుతము నేను సమస్యనుగూర్చి యేమియును తెలుపజాలను.

(౫) దైవప్రార్థనవలన పర్వతములుగూడ కదులునని నేనెరుగుదును గావున నే హిందూ మహమ్మదీయ సమస్యను గూర్చి కూడ నేను భగవంతుని ప్రార్థించెదను.

(౬) ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరచుటవలన హిందూమహమ్మదీయ కలహము అంతరించునను నమ్మకము నాకు కలిగినయెడల నేను దానికిగూడ సమ్మతించెదను.

(౭) ప్రత్యేక నియోజకవర్గముల నేర్పరచినచో మత కలహములు మరింత వృద్ధిచెందవా లేదా అను విషయము నాలోచించుట నావని కాదు.

(౮) మహమ్మదీయులలో అన్ని పక్షములవారినిమా ద సమాధాన పరుపవలెనని యే నేను కోరెదను.

షౌకతాలిగారి పరుష వాక్యములు

(౯) నేను దేశమునకు హానికరుడనని షౌకతాలీ గారనియుండినను అతడు నాకు చిరమిత్రుడగుటచేతను ఆ మాటలవలన నా నెట్టి చిక్కులకును గురిగాకుండునెడల నన్నటు లుచ్చరించినట్లు విమర్శించుట కతనికి స్వాతంత్ర్య ము కలదు. అందులకు నేనెట్టి ప్రత్యుత్తరము నియ్య నవసర ము లేదు.

జెనుగారి ప్రసంగము

(౧౦) గాంధి-ఇర్విను ఒడంబడికలోని షరతులను కాంగ్రెసువారు సరిగా నెరవేర్చుటలేదని కొన్ని ఆంగ్లో యిండియను పత్రికలు ప్రకటించెను నిజమని అది కేవలము అసత్యమైన ప్రకటనయేయని నేను నొక్కి చెప్పగలను. ఎవరో కొద్దిమంది తప్పులేకున్న నారంగమును సరిగా నెరవే ర్చుచున్నారు.

గుజరాతులో పన్నులను చెల్లించుట

"గుజరాతులో నింకను ప్రజలు పన్నులను సరిగా చెల్లించుటలేదు" అని జెనుగారు నుడివిన వాక్యములను వినునప్పుడు నాకు చాల ఆశ్చర్యము కలిగినది. స్థితులు సాధ్య మైనంత త్వరగానే పన్నులను చెల్లించుచున్నారు. ఒడంబడి కరిగినది మొదలు యూనిట గంట వ తేదివరకు బార్డోలివ ద్దను తాలూకాలవారు ౧ గంట ఉన్నా మాపాయులను చెల్లించిరి. జంబూసరుతాలూకావారు ౧ గంట వరకు రూ పాయలు చెల్లించిరి. ఇవి తక్కువ మొత్తము సరిగా కిస్తులు చెల్లించుచున్నదని జెనుగారనియున్నచో యిచటిమాదార్లను ఆ తాలూకాలనుండి తెలుపకుండినయెడ నే పన్నులను చెల్లించు చున్నది.

భూములను కొన్నవారికి విజ్ఞప్తి

నేటి లో భూములను కొన్నవారందరును ఆభూము లను మరల నిచ్చివేయవలెనని నేను వారికందరికిని పాదా క్రాంతుడనై వేడుకొనుచున్నాను. వారందరును ఆభూము లన్నిటిని తప్పక యిచ్చి వేసెదరనియే నమ్ముచున్నాను

సర్వశక్తులను వినియోగించు చుండుట

నేను దేశములను సందిగ్ధస్థితిలో నుంచు చున్నానని యెవ్వరును భావింపగూడదు. శాశ్వతమగు శాంతిని నెలకొ ల్పుటకు నేను సర్వశక్తులను వినియోగించుచున్నానని దేశీ యులందరును బాగుగా నెరిగియే యున్నారు. అది నెరవే రనిచో దేశీయులు మరల కష్టములకు గురిగావలసిన వారే యగుదురు. అందునకు నాకు సందేహము లేకలేదు.

రౌండుటేబిలు సభ

(౧౧) దేశీయులందరును నాకు తోడ్పడినచో నా పలు యుగనెడల రాయబారములవలన తప్పక శాశ్వతమగు శాంతి నెలకొనగలదని నాకు గట్టి నమ్మకము గలదు

సీమగుడ్డలు

(౧౨) దేశములోనున్న సీమగుడ్డలను మరల పంపివే యుటకు యేర్పాటులన్నియు పూర్తియైనవి. ఈ విషయము న నేను కొన్ని చోట్ల మాటలాడితినను వార్త నిజము కాదు.

సంపూర్ణమగు ఆర్థికస్వాతంత్ర్యమే పూర్ణస్వరాజ్యము

రెజినాల్డుగారికి లేఖకు మహాత్ముని ప్రత్యుత్తరము

గాంధి-ఇర్విను ఒడంబడికలో యిదివరకు కోరబడిన షరతులను సమ్మతించినట్లు కాదు. ప్రార్థన చేయవలసిన దేమ ఇది సాత్వికముగా నున్నది కాని అహింసాపూరితము గా గూడ నున్నది. సత్యాగ్రహసమయమున కోరబడినవారు వాపసు తీసుకొనిన వాటిలో కొన్ని మరల ప్రజల కీయబడినవే గాని సత్యాగ్రహము ప్రారంభించుటకు యోగ్యము లగు సాధ్యతలేవియునుగూడ నివ్వబడలేదు. పూర్ణస్వరాజ నివ్వబడునని చౌరస్తమునందు ప్రచురింపబడలేదు. వారటుల ప్రకటించినచో వారలకే కాంగ్రెసుప్రభుత్వముయొక్క ఆవశ్యకత లేకపోవును. మీ దేశమునకు న్యాయమును చేయుటకు తగిన ధైర్యము మీ శ్రోతలకు లేకపోవుట వలననే ఆ యుద్ధ ఆవశ్యకత మింకను నిలిచియున్నది. అతడు న్యాయము చేసినచో ఆ ఆవశ్యకతము నిశ్చయముగా నంతరించును. పూర్ణ స్వరాజ్యము మా జన్మహక్కు. దానికంటె తక్కువయగు స్వాతంత్ర్యమును మానాయకులు ఆదిలో ఆర్థికపరమైన స్వాతంత్ర్యమే యగును గాని సంపూర్ణ స్వాతంత్ర్యము కాజాలదు. అందువలన లాహోరు కాంగ్రెసుతీర్మాన ము వ్యర్థమగును అని రెజినాల్డుగారు వ్రాసిరి. ఇందులకు మహాత్ముడీవిధముగ ప్రత్యుత్తరము నిచ్చెను:—

"నేను మితవాదినని నొప్పుకొనక తప్పదు. మితవాది త్వము అతివాదిత్వము స్వభావమునకు సంబంధించినవి కావు. నిజముగ ప్రజాసేవకుడు హానిచేయు విషయములను ఆంతి రాజ్యమున విరుద్ధమైనవి కీర్తి ప్రకటించుటయే దేశసేవకుని ప్రధమ కర్తవ్యమగును. ఒడంబడిక నామోదించుటవలన స్వాతం త్ర్యము పూర్తిగా లభింపదు. ఒడంబడికను ఆమోదించుటవలననే దాని నామోదింపవలెనని నేను కాంగ్రెసువారిని కోరితిని. ఇదివరకుండిన సందిగ్ధస్థితి అనగా ఆ నిర్ధారణస్థితి పూర్తిగా తొలగి కొంత అభివృద్ధికలుగవలెనని స్పష్టముగా తెలుపబడెను. ప్రతినిధి మైత్రిని కోరినప్పుడు అందులకు సమ్మతించుటకు యేమాత్రము కొరతయు లేక వ్యాజము లభిం చినను గూడ నందులకు సమ్మతించుటయే సత్యాగ్రహి విధియగు ను ముఖ్య కర్తవ్యమైయున్నది. భారతీయులు కోరికను నగా కోరుచున్న కోరికలకు ప్రత్యుత్తరము అకస్మికముగా లభించినది. అది అసమగ్రము నుండినను యిర్విను ప్రభువు ను నాకును జరిగిన సంభాషణలలో సంపూర్ణమగు నిష్కా పట్యముతోగూడిన నిర్మల దృఢసంకల్పము నాకు గోచరించి నది. లాహోరుపత్రాకమే తుదముట్టునుగూడ త్రోసివేయబడ లేదు. ౧౯౨౯ డిశంబరు ౩౧ వ తేదీని అధినివేశ స్వాతం త్ర్యము పరిత్యజింపబడెను. ఇప్పుడు పూర్ణస్వరాజ్యమే మన వాంఛితమై యున్నది. సరిసమాన గౌరవముతోను పరస్పర హితములవారితోను ఎవరు విడిపోకోరినను విడిపోవుటకు హక్కుతోను బ్రిటిషువారితో కలసియుండుటకు వీలైనచో నందులకు నేను సమ్మతించెదను. ఈ కొన్ని రెమ్మలవలన నిది లభింపకపోయినచో ఇప్పుడు రక్షణ లవబఢుచున్న నిరోధకములుటను గూడ నవకాశము కలదు. రౌండుటేబి లు సభ విఫలమగునెడల నందులకు కాంగ్రెసు వారు బాధ్యులుకారు. మరింత అధికమగు నైతిక ప్రతిష్ఠతో వెడ లివచ్చెదరు. కాంగ్రెసువారి కోరిక మరింత స్పష్టముగా తెలుపబడెను. అది సంపూర్ణముగా సమర్థింపబడును. పూర్ణ స్వరాజ్య ప్రబోధమునుగూర్చి యెవ్వరును పొరబాటును చెంద గూడదు. కోట్లకొలది నిరుపేదలకు సంపూర్ణమగు ఆర్థిక స్వా తంత్ర్యమే పూర్ణస్వరాజ్యము. ఎవరో యొక సంఘమువారి యొక్క ప్రత్యేక లాభముకొరకు మాత్రమే ఉపయోగించు నట్టి పాపభూయిష్టమగు సంబంధమిది యెంతమాత్రమును కాదు. బీదల నుద్ధరించుటయే ప్రధాన సమస్యగా నుండ వలెను"

స్థాపింపబడనున్న ఆంధ్రోన్నత పాఠశాల సహాయార్థము

౧౯౩౭ ఏప్రిలు ౨౮ వ తేది బుధవారము

రాత్రి ౯—౩౦ గంటలకు

హైదరాబాదు అమేచూర్ డ్రమాటిక్

అసోసియేషన్ వారు ఇంగ్లీషుభాషయందు

వసంతసేన

నేటుజార్జి జెమ్నాజియం హాలు చదరుఘాటు, హైదరాబాదునందు ప్రదర్శించెదరు.

టికెట్ల ధరలు:— రు ౫, ౩, ౨, ౧. టికెట్లు మూర్తాలకంపెనీ స్టేషన్ రోడు యందును రెసిడెన్సీలోని కృష్ణదేవరాయలు ఆంధ్ర భాషానిలయమునందును దొరకును.

ఎస్. ఎస్. ఇమంగటి
గౌరవ కార్యదర్శి

పరిశోధకులకు సూచన

[శ్రీ శేషాద్రి రమణ కవులు]

ఆంధ్రదేశ చరిత్ర మీ సమయమున గూడ అసమగ్రము అపరిశోధితము. అవ్యక్తముగా నున్నది ఆంధ్రదేశమునందలి ముఖ్యభాగములు నిజాము దొరతనమువారి క్రింద నున్నవి. రాష్ట్రకూటుల రాజధానియగు మాన్యఖేటము, చాళుక్యరాజుల రాజధానియగు వాతాపి. కల్యాణపురము. కాకతీయుల రాజధానియగు ఓరంగల్లు ఆంధ్రుల విస్తృత సామ్రాజ్యమగు ప్రతిష్ఠానపురము వెలమవీరుల క్షేత్రమగు గురాచకొండ నిజాము దేశమున ప్రసిద్ధ స్థలములు.

ఈ స్థలములలో పరిశోధనము సమగ్రముగా జరుగుట యే రాష్ట్రమునందంతట ఆంధ్ర సోదరులు పరిశోధనము గావించినగాని దేశచరిత్రము సమగ్రము కాజాలదు. నిజాము రాష్ట్రమున శాసనములు వేలకొలది కలవు వీని పర్యవసానము దుర్భరమైనది గోలకొండ, గోపాలపేట బావులందును కల్యములకును తోటలకును ఆలయముల కిప్పటికిని చెలుతీయాములకును యథేష్టముగా శాసనముల మనము గాక్లైని యోగము చేసితిమి. దీనివలన నెంత చరిత్రమున కపకారము జరిగినదో మనము గ్రహింపలేకున్నారము. నిజాము రాష్ట్రము దేశచరిత్రమునకు పట్టుకొమ్మ యని గ్రహించినవారిలో కె. వి. లక్ష్మణరావు పంతులుగారు ప్రథమగణ్యులు. వారొక యుద్యోగోపన్యాసమున ఈక్రింది యభిప్రాయము నిచ్చుటలుల మాటలాడియున్నారు. "నిజాము రాష్ట్రము చరిత్రమునకు రత్నముల మూట ఇచటి దొరతనమువారు ప్రచురించిన శాసనములు చాల తక్కువ. అందువలనే యువకులు ఎందరు నేతకొని విశ్రాంతి సమయములలో ఒక్కొక్క ప్రాంతమున కేగి చరిత్రాంశములు సేకరించుటయు, శాసనములను ప్రతులు దీయుటయు అవసరము. అట్లు జరిగిన దేశచరిత్రమునకు కొదలేని దాయము కాగలదు."

ఈ యుపన్యాసాంశములు వెలువడి పది సంవత్సరములు దాటినది ఈ దివ్యబోధము యువకులలో నొకింతైన చలనము కలుగజేయలేదు పరిశోధక సంఘము మాత్రము సంవత్సరమున కొకమాసము ఐదువురకు పరిశోధక వావకాశము కలుగజేయుచున్నది. అంతమాత్రమున సర్వము సమగ్రముగా వాకొన వీలుకాదు. అంగ్లమున సర్వేయరు లున్నట్లు గవారు ప్రతి జిల్లాకును మాన్యులు సిద్ధముచేసి ఎటునెట ఆంధ్రదేశమునకే విశేషములు శాసనములు స్థాపములు ఎవి ప్రదేశములు గలవో గ్రంథస్థము గావించిరి. అటులనే నిజాము రాష్ట్రములోని ప్రతి మండలమునకు ఒక మాన్యువలు అవసరము దాని సహాయమున ఎట్టి చేసిపెట్టుటకు కలదో గ్రహింపకపోవచ్చును. పూర్వపు వృత్తాంతములు మన పెద్దలు తరము వారలు కథలుగా చెప్పుదురు. ఆ చరిత్రాంశములను గూర్చిన కథలు పాటలు వాడుకలో నుండును. వానిని సేకరించుట అత్యవసరము. నూరు సంవత్సరముల క్రిందట మెకంజి దొరగారు ఇట్టి చరిత్రాంశముల ప్రజాముఖమునుండి విని వినినటుల వ్రాయించెను అవి యిప్పుడు మదరాసు ఓరియంటలు లైబ్రరిలో నుండి చరిత్రకారులకు అత్యంతముగా తోడ్పడుచున్నవి. అందు నిజాము రాష్ట్రమునందలి గ్రామముల కైఫీయతులు, శాసనములు కలవు జీర్ణావస్థలో నున్న వానికి ప్రత్యుత్తరములు వ్రాసి రాష్ట్రీయ కేంద్ర గ్రంథ నిలయములలో చేర్చుట అత్యవసరము.

యువకులు ఉన్నత విద్యాలయములనుండి సెలవులలో దమ గ్రామములకేగినపుడు ప్రచారము గావించునపుడును పరిశోధక దృష్టితో గావింపవలసిన ప్రయత్నము లెన్నెని కలవు వానిలో గొన్ని టిని యువకుల తోడ్పాటు కోరి ఇట సూచించుచున్నారము. ఇంతకుముందు గాని కొన్ని గాని యువకులు నిర్వహింపగల్గినచో తాము గావించిన సేవ పత్రికలలో ప్రచురించుట ఉపయోగకరము ౧. శిథిలములై మారుమూలల బడియున్న విగ్రహములు గ్రామమధ్యమునకుగాని ఆలయమునకుగాని చేర్చుట లేదా తుంటరి బాలుర కలన చెడిపోకుండ ఉన్నచోటుననే ఉంచి కాపాడుట ౨. తాళపత్ర గ్రంథము లున్నచో సేకరించి పరిశోధక సంఘమువారికి సమర్పించుట లేదా వాని వివరములు పత్రికలలో ప్రచురించుట. ౩ శాసనములున్నచో వానిని జదివి కాగితముపై వ్రాయుట లేదా మునుపెవరైన వ్రాసినచో దాని ప్రతులు సేకరించుట ౪ ఆ స్థానికులు గ్రామమును గూర్చి గ్రామపాలకుల గూర్చి ఆలయముల గూర్చి తెలుపు వృత్తాంతములు వ్రాసికొనుట ౫ సర్గ్రహముగ మఖ్యాంశములతో గ్రామచరిత్రము వ్రాయుట, అందు చరిత్ర విశేషములు, శిల్పములు, వాఙ్మయము, మున్నగు అంశములు ఉదాహరింప వలయును ఈవిధముగ దేశసేవ చేయు ప్రతి యువకుడు చరిత్రాంశములకు పోషణ మొసగ్ మాతృసేవ గావించుట అత్యవసరము.

ఆయుర్వేద వైద్య సమ్మేళనము

దేవరకొండయందు జరిగిన ద్వితీయ ఆంధ్ర మహాసభయందు చేయబడిన ౫ వ తీర్మానమిట్లున్నది:—

"యునాని వైద్యమును ప్రోత్సహించుచున్నట్లే ఆయుర్వేద వైద్యమును సర్వ విధముల ప్రోత్సహించవలెనన్న ప్రజాభిప్రాయము ప్రభుత్వము వారి లక్ష్యమునకే కను రాలేదు కనుక, ఆంధ్ర ప్రాంతములో నున్న ఆయుర్వేద వైద్య ప్రముఖులు నగరములో నొక పాఠశాల నేర్పరచి సక్రమ పద్ధతులనడుపుచు ప్రభుత్వమువారి సహాయమును బడయుటకు ప్రయత్నించవలయునని ఈ మహాసభవారు కోరుచున్నారు."

ఆయుర్వేద వైద్య పాఠశాలను నగరములో స్థాపించు భారమును మహాసభవారు ఆయుర్వేద వైద్య ప్రముఖులపై మోపియున్నారు. హైదరాబాదు, సికింద్రాబాదులలో నున్న వైద్య ప్రముఖులీ విషయమున కృషిసలిపిన నీ కార్యము సవలీలగా నెరవేరునన్న దృఢవిశ్వాసము గలదు. కావున పాఠశాలను స్థాపించు విషయమున నభిమానము గలవారు తమ యభిప్రాయమును పత్రికా ముఖమునగాని కేంద్రసంఘమునకు వ్రాసిగాని ప్రకటించవలెనని కోరుచున్నాము. మన దేశములో నున్న ఆయుర్వేద వైద్యుల పట్టికనుగూడ తయారుచేయ నుద్దేశించియున్నాము గావున సంపూర్ణ విలాసము కేంద్రసంఘ కార్యాలయమునకందజేయ ప్రార్థితులు.

హైదరాబాదు సికింద్రాబాదులలో నున్న వైద్యప్రముఖుల సమావేశమును కేంద్రసంఘ కార్యాలయమున త్వరలో సమావేశపరచి మహాసభలో చేయబడిన తీర్మానమును గురించి ఆలోచించ నుద్దేశించినారు. కనుక అనుకూలమైన తేదిని గురించి తెలిపి తోడ్పడెదరు గాక యని ఆయుర్వేద వైద్య ప్రముఖులను గోరుచున్నాము.

౧౫—౪—౧౯౩౭ హైదరాబాదు

సు. ప్రతాపరెడ్డి
మా. హనుమంతరావు
కార్యదర్శులు.

పత్రికా పరిచయము

యాత్రికమార్గదర్శి పత్రిక:—సంపాదకులు కె. నరసయ్యగారు, నెల్లూరునుండి ప్రకటింపబడుచున్న వారపత్రిక సంవత్సర చందా రు ౨—౮—౦. విలాసము తిరుపతి.

ఈ పత్రిక ప్రతి శనివారము ప్రకటింపబడును. ఇందు దక్షిణదేశము నున్న పుణ్య క్షేత్రముల గూర్చిన వివరములు ప్రకటింపబడును. యాత్రికులు చదువదగినది.

REG No N 45 Reg. No. M. 2185

Printed and published by G. Ramakrishna Reddy at the Golconda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy